
మురళీ నాయక్‌కు నివాళులర్పిస్తున్న జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ బంజారా విద్యార్థి సంఘం నేతలు


అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి జర్నలిస్టు సంఘం నేతలు

# మురళీ నాయక్ త్యాగం మరువలేనిది

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: పాకిస్తాన్‌తో యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సిందూర్‌లో అశువులు బాసిన సైనికుడు మురళీ నాయక్‌కు జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ బంజారా విద్యార్థి సంఘం నేతలు ఘన నివాళులర్పించారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరుడైన సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేద కుటుంబంలో పుట్టి దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ త్యాగం మరువలేనిది అన్నారు. పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో భారత దేశం విజయం సాధించాలని, దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలన్నారు. విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య రాజ్ కుమార్, ధరావత్ వినోద్ కుమార్, భూక్య విష్ణు, మోహిత్ నాయక్, ధరావత్ సంధ్యారాణి, శిల్పా చౌహాన్ తదితరులు ఉన్నారు.

### కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ గాంధీ విగ్రహ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుడైన మురళీ నాయక్‌కు, వీర సైనికులకు నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలొడ్డి పోరాడుతున్న సైనికుల సేవలు త్యాగాలు గొప్పవన్నారు.జర్నలిస్టు సంఘాల నేతలు విద్యా వెంకట్, తోట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, గడ్డమీది బాలరాజు, మొగుళ్ల మాణిక్య రెడ్డి, కోహిర్ నాగరాజు,రాహుల్, ప్రవీణ్, జయకుమార్, సాగర్ రెడ్డి, రాము, నవీన్ గౌడ్, రమేష్, రాకేష్, రాజు, నరసింహారావు, వెంకటేష్, రామారావు, హరికృష్ణ, మారుతి సాగర్ పలు పార్టీల నేతలు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మియాపూర్ బీఆర్ఎస్ నేతలు


ఎమ్మెల్యే కృష్ణారావుకు ఫొటోను బహూకరిస్తున్న మియాపూర్ బీఆర్ఎస్ నేతలు

మియాపూర్ మే 10: శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పార్టీ కార్యక్రమాలపై ప్రతినిధులతో చర్చించారు. అనంతరం బీఆర్ఎస్ నేత కిరణ్ ఆరు ఫీట్ల ఫొటోను బహూకరించారు . ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పార్టీ నేతలు బీఆర్ఎస్ కిరణ్ యాదవ్, జహంగీర్, గంగాధర్, బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి రాజు, యములవలస, రోహిత్, జస్వంత్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, మే 11 : మాదాపూర్ లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులసాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా శనివారం బెంగళూరు నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి మేఖల అగ్నిహోత్రి భరతనాట్యం, శ్రీదేవి ప్రశాంత్ శిష్య బృందం కూచి పూడి నృత్య ప్రదర్శనల తీరు ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం కళాకారులందరికీ జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.


నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు




# సైనికుల రుణం తీర్చుకోలేనిది

**సైనికుల సహాయ నిధికి ఎమ్మెల్యే కృష్ణారావు కుమారుడు, కూతురు రూ.10 లక్షల విరాళం**

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికుల సహాయనిధికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూతురు శ్రీలత, కుమారుడు సందీప్‌రావులు రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను, బంధుత్వాలను త్యాగం చేసి పోరాడుతున్న సైనికుల రుణం తీర్చుకోలేనిది అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడుతున్న వారి సేవలను కొనియాల్సిందేనన్నారు. ఈ సమయంలో దేశంలోని ప్రతి పౌరుడు సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తన వంతు బాధ్యతగా సైనిక సంక్షేమ నిధికి ప్రధానమంత్రి సహాయనిధికి పది లక్షల రూపాయలు విరాళంగా అందిస్తున్నట్లు


ఎమ్మెల్యే కృష్ణారావు కుమారుడు సందీప్ రావు

తెలిపారు. పాకిస్తాన్ పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని ఉగ్రవాదం కనుమరుగు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో ప్రజలందరూ సుభిక్షంగా సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అందాల పోటీలను విరమించుకోవాలి

**ఎమ్మెల్యే కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: హైదరాబాద్ నగరం లో నిర్వహిస్తున్న అందాల పోటీని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యం లో అందాల పో టీలు



నిర్వహించడం సరికాదని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఎందరో సైనికులు ఆశువులు బాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన సైనిక కుటుంబాలకు మేము ఉన్నామని ధైర్యాన్ని కల్పించే సంకల్పం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అందాల పోటీలు నిర్వహించడంపై కాకుండా యుద్ధ పరిస్థితులను అన్వేషించుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు.




## కష్ట కాలంలో ఆదుకుంటుంది

**ఎమ్మెల్యే కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: కష్ట కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన కుక్కల రవిశంకర్ కు రూ.1.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. పేదల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఉన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు

## హైటెక్ సిటీలో మాక్ డ్రిల్

కొండాపూర్, మే 11: అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రత కోసం ఆదివారం హైటెక్ సిటీలోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మాక్ డిజాస్టర్ డ్రిల్ ను నిర్వహించారు. డ్రిల్ ద్వారా భారీ అగ్ని ప్రమాదం లేదా సామూహిక ప్రమాదం వంటి పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. ఇందులో హాస్పిటల్ వైద్య సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది, పోలీస్, అంబులెన్స్ సేవల బృందాలు భాగస్వామ్యం అయ్యాయి. అన్ని విభాగాలు సమన్వయంగా ప్రతిస్పందిస్తూ అత్యవసర పరిస్థితులలో ఎలా పనితీరు కనబరిచాలో ప్రదర్శించారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ అనిల్ కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# సిగరెట్ వ్యాపారులను బెదిరిస్తున్న ముఠా అరెస్ట్

మియాపూర్, మే 10: సిగరెట్ సప్లై చేసే వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ కుమార్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. జైల్ వార్డెన్ గయిని శ్రీకాంత్(36), పోలీస్ కానిస్టేబుల్ చిదిరి అమర్నాథ్ (41) మరో ఇద్దరు మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ ఖాన్, మలక్‌పేట్‌కు చెందిన వాసం శ్రీకాంత్‌లతో కలిసి ముఠాగా ఏర్పడి సిగరెట్లు తరలిస్తున్న వారిని రోడ్డుపై అడ్డగించి, గంజాయి సరఫరా చేస్తున్నారంటూ బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో సైతం ఈ ముఠా జైలుకు వెళ్లి వచ్చారని ఆయన చెప్పారు. జైలు నుండి విడుదలై మియాపూర్, సైఫాబాద్, అల్వాల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఏసీపీ తెలిపారు. మియాపూర్, కొల్లూరు పోలీసులు కలిసి ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న మియాపూర్ ఏసీపీ శ్రీనివాసకుమార్

సమావేశంలో మియాపూర్ సీఐ క్రాంతికుమార్, డీఐ మియాపూర్ రమేష్ నాయుడు, కొల్లూరు ఎస్‌హెచ్ ఓ రవీందర్ తో పాటు హెడ్ కానిస్టేబుళ్లు కొల్లూరు పి విజయ కుమార్, చంద్రశేఖర్ మియాపూర్, ప్రేమ్ కుమార్ మియాపూర్, పూల్యానాయక్ మియాపూర్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్ కొల్లూరు, సుభాష్ చంద్రబోస్ మియాపూర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే మెరుగైన శాంతిభద్రతలు

**డీసీపీ సురేష్ కుమార్**

జగద్గిరిగుట్ట మే 10: మెరుగైన శాంతిభద్రతల కోసం స్థానికుల సహకారం, టెక్నాలజీ వినియోగం అవసరమని బాలనగర్ డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ రామలింగేశ్వర ఆలయంలో శనివారం అవగాహన సదస్సుకు ఆయన ఏసీబీ హనుమంతరావు తో కలసి హాజరయ్యారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనల సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. దుకాణాలు, ప్రార్థనా మందిరాలు, నివాస సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తమ కాలనీలో పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. జీడిమెట్ల సీఐ మల్లేష్, ఆలయ ప్రతినిధులు రంగా శ్రీనివాస్ గౌడ్, జల్దా రాఘవులు, సత్యనారాయణ రావు, స్థానిక నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.









ఉగ్రవాదులకు వ్యతిరేకంగా సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్న బీఏఐ ప్రతినిధులు

## బీఏఐ సంఘీభావ ర్యాలీ

మాదాపూర్, మే 10: భారత్ ,పాక్‌ల మధ్య జరిగిన యుద్ధంలో భారత జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందాడు. ఈ నేపథ్యంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని బీఏఐ కార్యాలయం ఆవరణలో బీఏఐ హైదరాబాద్ చైర్మెన్ శ్రీనివాస్ రావుతోపాటు బీఏఐ ప్రతినిధులు శనివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్‌కు నివాళులర్పించారు.

### వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి రూ.1 లక్ష విరాళం

వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి బీఏఐ మాజీ అధ్యక్షుడు శీనయ్య రూ.1లక్ష విరాళాన్ని ప్రకటించారు. అనంతరం ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి రోజుతన ఖాతా నుండి రూ.150లను ప్రధాని ఫండ్‌కు పంపించనున్నట్లు ఆయన ప్రకటించారు.




